

19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

శుక్రవారం 06 మార్చి 2026 పేజీలు 11




విద్యార్థులకు నాణ్యమైన

# భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి
- అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి
- విద్యార్థులకు స్వయంగా ఆహారం వడ్డించి వారితో కలిసి భోజనం చేసిన కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 05):** అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. గురువారం ఆయన వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం ఒకటి మరియు రెండు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. పిల్లలు ఎంత మంది ఉన్నారు, శ్యామ్ మ్యామ్ పిల్లలు ఎంత మంది ఉన్నారని వివరాలు

మిగతా 3లో

## మైసమ్మగూడలో జోరుగా

# అక్రమ నిర్మాణాలు

**జి ప్లస్ టు అనుమతులతో ఐదు,ఆరు అంతస్తులు-నిబంధనలు గాలికి**

- పార్కింగ్, సెట్‌బ్యాక్‌లకు తూట్లు-కోట్లలో ప్రభుత్వ ఆదాయానికి గండి
- స్పందించని టౌన్ ప్లానింగ్ అధికారులు- చర్యలు ఎప్పుడు?

మేడ్చల్ సర్కిల్ పరిధిలోని గుండ్లపోచంపల్లి డివిజన్‌లోని మైసమ్మగూడలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. భవన నిర్మాణాల్లో పాటించాల్సిన చట్టాలు, నియమ నిబంధనలు కాగితాలకే పరిమితమై నేలమీద అమలు కావడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భవన నిర్మాణాలకు అవసరమైన సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్ స్థలాలను తప్పనిసరిగా వదలాల్సి ఉన్నప్పటికీ చాలా చోట్ల వాటిని పూర్తిగా పట్టించుకోవడం లేదు. జి ప్లస్‌టు అనుమతులు తీసుకొని ఐదు, ఆరు అంతస్తుల వరకు నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఇదే కాకుండా వ్యవసాయ భూముల్లో ఎలాంటి ల్యాండ్ కన్వర్షన్ లేకుండానే భవనాలు నిర్మిస్తున్నట్లు సమాచారం. దీంతో ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం నష్టపోతుందని స్థానికులు అంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు లోపాయికారీ ఒప్పందాల ద్వారా స్వలాభం పొందుతున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 05)**




3లో

నియమాలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేస్తున్న భవనం

## ప్రజాపాలన-ప్రగతిలో

# ప్రత్యేక కార్యక్రమాలు

- నేటి నుంచి వచ్చేనెలా 12 వరకు అమలు
- జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి –

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి5) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు చేపట్టనున్న ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు కె.చంద్రారెడ్డి, శ్రీనివాస్‌లతో కలిసి జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, వార్డు అధికారులు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

మిగతా 3లో



## నియోజకవర్గ అబివృద్ధి కోసం సీఎంను కలిసిన చేవెళ్ల ఎమ్మెల్యే

**చేవెళ్ల, మేజర్ న్యూస్(మార్చి 05):** చేవెళ్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. చేవెళ్ల నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రహదారి నిర్మాణాలు, తాగునీటి సమస్య పరిష్కారం, విద్యా, వైద్య సదుపాయాల విస్తరణ వంటి అంశాలపై ముఖ్యమంత్రితో విస్తృతంగా చర్చించారు.దప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కాలె యాదయ్యకు హామీ ఇచ్చారు.

## ఇంద్రా నగర్‌లో 9 లక్షల రూపాయలతో

# ఐ మార్క్స్ లైట్ల మంజూరు

- సర్పంచ్ మహబూబ్ బీ
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు.



**జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:5):** మండల పరిధిలోని ఇంద్రా నగర్ గ్రామములో గురువారం నాడు సర్పంచ్ మహబూబ్ బీ ఆధ్వర్యంలో ఐ మార్క్స్ లైట్ల కు శంకుస్థాపన చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి గ్రామములో ఐ మార్క్స్ లైట్ల అమరిక కోసం స్థానిక ఎమ్మెల్యే

మిగతా 3లో

సూర్య
www.suryaa.com

శుక్రవారం
6 మార్చి 2026

# నేటినుండి ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు : ఎంపీడీవో కుసుమ మాధురి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి05 ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే 99 రోజులు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఆమనగల్లు మండలంలో నేటి నుండి జూన్ 12వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కుసుమ మాధురి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సానిటేషన్, తడి చెత్త పొడి చెత్త నిర్వహణ, విద్య, వైద్యం ఆరోగ్యం, గ్రామాలలో రోడ్ల మరమ్మతులు, శ్రమదానం, వన సంరక్షణ, పశువుల షెడ్స్ నిర్మాణాల కార్యక్రమాలు మండలంలోని 13 గ్రామపంచాయతీ గ్రామాలలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మార్చి 6 నుండి జూన్ 12 వరకు దశలవారీగా శాఖల వారీగా చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాలలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని వివిధ శాఖల అధికారులు తహసిల్దార్, మండల విద్యాధికారి, ఏ ఈ పి ఆర్, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్, ఏ ఈ హౌసింగ్, ఏ ఈ ఆర్ అండ్ బి, ఏఈ మైనర్ ఇరిగేషన్, ఏపీవో, ఏపీఎం, , ఎంపీ ఓ, పోలీస్, ఎక్సైజ్, మెడికల్ అండ్ హెల్త్, అంగన్వాడి, వెటర్నరీ మొదలగు శాఖల అధికారులు తమ సహాయ సహకారలు మండల, గ్రామ స్థాయి లో అందిస్తూ విజయవంతం చేసేందుకు సహకరించాలని ఎంపీడీవో కోరారు.

# ప్రజా ప్రభుత్వంలోనే పేదోడి ఇంటి నిర్మాణం సాధ్యం

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి




షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 05) ప్రజా ప్రభుత్వంలోనే ప్రతి పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని అప్పారెడ్డి గూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం గ్రామ సర్పంచ్ సందీప్ గౌడ్ గ్రామంలో ఆర్ వో వాటర్ ప్లాంటును ప్రారంభించారు. గ్రామంలో నూతన విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేయించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, ఇతర గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వారంలో విద్యుత్ సమస్య తీరుస్తాం... డి ఈ రమేష్ చంద్ర

### డీఈ కి కృతజ్ఞతలు తెలిపిన.... కౌన్సిలర్ శ్రీధర్

మొయినాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 05) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన 14వ వార్డు కౌన్సిలర్ కర్రోళ్ల శ్రీధర్ తన వాటిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు శ్రీకారం చుట్టారు సురంగల్ గ్రామ పరిధిలోని 14వ వార్డులో చాలాకాలంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సమస్య ఉందని వాటిని ఎన్నికల్లో గెలిచిన వెంటనే తీరుస్తానని ఇచ్చిన హామీ ఇచ్చారు అందులో భాగంగా గ్రామంలో ఉన్న సమస్యల విషయమై రెండు రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే కాలయాదైన కలిసి సమస్యలు వివరించారు అందుకు ఆయన స్పందించి గ్రామానికి ఆర్టీసీ బస్సు సమస్య పరిష్కరించాలని మెహిదీపట్నం డిపో మేనేజర్ కు ఫోన్ చేయడం జరిగిందన్నారు వార్డులో ఉన్న విద్యుత్ సమస్య తీర్చేందుకు డి ఈ రమేష్ చంద్రకు ఫోన్ చేసి విద్యుత్ సమస్య వెంటనే తీర్చాలని అన్నారు అదే విషయంలో గురువారం కోకాపేట్ పరిధిలో గల డీఈ కార్యాలయంలో కౌన్సిలర్ కర్రోల శ్రీధర్ విద్యుత్ అధికారి రమేష్ చంద్రని కలిసి సమస్యను వివరించారు



దాంతో ఆయన సానుకూలంగా స్పందించి వారం రోజుల్లో మీ సమస్యను పరిష్కరిస్తామని వెంటనే ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు సమస్య పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించినందుకు కౌన్సిలర్ కరోల శ్రీధర్ సురంగల్ గ్రామ మాజీ వార్డ్ మెంబర్ ఎలగని అశోక్ గౌడ్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంతి హిల్స్‌లో డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం

### సూర్య కథనంతో స్పందించిన జీహెచ్ఎంసీ రంగంలోకి దిగిన శానిటేషన్ సిబ్బంది



బాలాపూర్,మేజర్ న్యూస్ (మార్చి 05): ప్రశాంతి హిల్స్ 58వ డివిజన్ హుడా కాలనీ రోడ్ నం.4లో గత కొన్ని రోజులుగా డ్రైనేజ్ పొంగిపొర్లి మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తూ స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగించిన సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం దొరికింది. ఈ సమస్యపై నిన్న వెలువడిన సూర్య పత్రిక కథనం నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి శానిటేషన్ సిబ్బందిని రంగంలోకి దింపారు.గురువారం ఉదయం జీహెచ్ఎంసీ సర్కిల్‌కు చెందిన శానిటేషన్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మాన్హోల్‌ను తెరిచి డ్రైనేజ్ కాలువలను పూర్తిగా శుభ్రం చేశారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, మురుగును తొలగించి నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు చేపట్టారు. దీంతో రోడ్డు మీద నిలిచిపోయిన మురుగు నీరు తొలగిపోవడంతో కాలనీవాసులు ఊపిరిపీల్చుకున్నారు.ఇటీవల డ్రైనేజ్ మూతలు సరిగా లేకపోవడం, కాలువల్లో చెత్త పేరుకుపోవడం వల్ల మురుగు నీరు రహదారిపైకి వచ్చి దుర్వాసన వ్యాపిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించింది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో ప్రశాంతి హిల్స్ కాలనీవాసులు మరియు బీజేపీ నాయకుడు బొంత కృష్ణ ఈ అంశాన్ని తీవ్రంగా ప్రస్తావించారు.ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఘాటుగా డిమాండ్ చేశారు.సూర్య పత్రికలో వార్త వెలువడిన వెంటనే జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి శానిటేషన్ సిబ్బందిని పంపించడం పట్ల స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు.సమస్యను త్వరితగతిన పరిష్కరించినందుకు జీహెచ్ఎంసీ సిబ్బందికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.అయితే ఇలాంటి సమస్యలు మళ్లీ తలెత్తకుండా డ్రైనేజ్ వ్యవస్థపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, మాన్హోల్‌లను సురక్షితంగా మూసి ఉంచాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారం కోసం విభాగం కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మృగవనిలో ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం...

### రానులను ప్రకృతిని కాపాడడం మన బాధ్యత... రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్





మొయినాబాద్ మేజర్ న్యూస్ (మార్చ్ 4) పర్యావరణ పరిరక్షణ జీవన వైవిధ్యం మనకు అవసరమైన ఆరోగ్యం వన్యప్రాణుల జీవనశైలి మన సంపద మన సాంప్రదాయాలు మానవ మనుగాడా అనే ముఖ్యమైన అంశాలు ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటుందని మృగవని నేషనల్ పార్క్ రేంజ్ ఆఫీసర్ బి లక్ష్మణ్ అన్నారు బుధవారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిల్కూర్ రెవెన్యూ లో గల మృగవాని నేషనల్ పార్క్ లో ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా అజీజ్ నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మృగవాని పార్కును సందర్శించి అక్కడున్న నెమలను దుప్పి జింక లేడి లాంటి వనప్రాణులను చూసి తిలకించారు ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి మూడవ తేదీన ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం జరుపుకుంటారని అన్నారు విద్యార్థులకు వన్యప్రాణుల గురించి వాటితో మానవాళికి ఉన్న అనుబంధాన్ని వృక్ష సంరక్షణ చేస్తే ప్రకృతి మనకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి వాటి నుంచి మానవాళికి కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు ప్రకృతి లో మానవాళికి కావాల్సిన అనేకమైన ఔషధాలు సుగంధ ద్రవ్యాలు వైద్యం లాంటి సంపదలు ఎన్నో ఈ ప్రకృతిలో దాగి ఉన్నాయని విద్యార్థులకు తెలిపారు ప్రకృతిని మనము రక్షించినప్పుడే వాటి ప్రయోజనాలను ప్రతి ఒక్కరము పొందగలుగుతామన్నారు అందుకే చెట్ల సంరక్షణ విషయంలో అందరూ బాధ్యతగా ఉండి ప్రతి ఒక్కరు ఒక చెట్టును నాటాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పార్కు క్షేత్రస్థాయి అధికారి రవి ప్రకాష్ డిఆర్ఓ చిల్కూర్ రవికుమార్ డిఆర్ఓ మొయినాబాద్ బాలిక్ పార్క్ పార్కు సిబ్బంది పాల్గొన్నారు.

# కుల మతాలకతీతంగా ఇఫ్తార్ విందు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 05): కుల మతాలకతీతంగా ఇఫ్తార్ విందులు దోహదపడతాయని తెలంగాణ వెజిటేబుల్ మార్కెట్ కమిటీ అసోసియేషన్ సభ్యులు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా గురువారం జిహెచ్ఎంసి జల్ పల్లి కార్యాలయంలో వెజిటేబుల్ అసోసియేషన్ సభ్యులు అలీ మన్సూరి, బర్కత్ అలీ, అమీర్, నాగభూషణం, హుస్సేన్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి జల్ పల్లి కార్యాలయ అధికారులకు, సిబ్బందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడంతో కుల మతాల ఐక్యానికి, గంగాజమున తెహజీబ్ కు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. జల్ పల్లి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది, కార్మికులంతా ఒకే కుటుంబంలా కలిసి ఉండడానికి ఈ ఇఫ్తార్ విందు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి జల్ పల్లి డిప్యూటీ కమిషనర్ బి వెంకట్రామ్, అధికారులు, సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంద్రా నగర్‌లో 9 లక్షల రూపాయలతో
# ఐ మాక్స్ లైట్ల మంజూరు



**మొదటిపేజీ తరువాయి...**

శంకరన్న చొరవతో మన మండలములో అన్ని గ్రామపంచాయతీ పరిధిలో ఐ మాక్స్ లైట్ల ను వేయటం జరిగింది అని రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తనయుడు అక్రమ్, ఉప సర్పంచ్ శేకర్, వార్డు సభ్యులు అన్వర్, ప్రవీణ్, చెన్నయ్య, బొడం పాటి చంద్ర బాబు గౌడ్, గోష్గి శేకర్, గద్దె శేకర్, అశోక్, నర్సింలు, కుమార్ గౌడ్, యాదగిరి గౌడ్, రాములు, మధునాల యాదయ్య, పొట్ల లక్ష్మణ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ తనయుడు అక్రమ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా జకారం సర్పంచ్ చంద్ర శేఖర్, మాజీ వైస్ ఎం పి పి. చంద్ర బాబు గౌడ్, మాజీ ఎం పి టి సి పిట్ట రజిత, మాజీ సర్పంచ్ బాల్ రాజు సలీమ్, చెన్నగల్ల నర్సింహులు జి. శేకర్, గద్దె శేకర్, తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మగూడలో జోరుగా అక్రమ నిర్మాణాలు

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 05):** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని గుండ్లపోచంపల్లి డివిజన్‌లోని మైసమ్మగూడలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. భవన నిర్మాణాల్లో పాటించాల్సిన చట్టాలు, నియమ నిబంధనలు కాగితాలకే పరిమితమై నేలమీద అమలు కావడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భవన నిర్మాణాలకు అవసరమైన సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్ స్థలాలను తప్పనిసరిగా వదలాల్సి ఉన్నప్పటికీ చాలా చోట్ల వాటిని పూర్తిగా పట్టించుకోవడం లేదు. జి ప్లస్?టు అనుమతులు తీసుకొని ఐదు, ఆరు అంతస్తుల వరకు నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఇదే కాకుండా వ్యవసాయ భూముల్లో ఎలాంటి ల్యాండ్ కన్వర్షన్ లేకుండానే భవనాలు నిర్మిస్తున్నట్లు సమాచారం. దీంతో ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం నష్టపోతుందని స్థానికులు అంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు లోపాయికారీ ఒప్పందాల ద్వారా స్వలాభం పొందుతున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**కాంక్రీట్ జంగల్‌గా మారుతున్న మైసమ్మగూడ:**

మైసమ్మగూడ పరిసరాల్లో సుమారు 15 ఇంజినీరింగ్ కాలేజీలు ఉండటంతో విద్యార్థుల కోసం హాస్టళ్లకు భారీ డిమాండ్ ఉంది. దీనిని ఆసరాగా చేసుకొని భవన నిర్మాణాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కింది స్థాయి అధికారులను ప్రసన్నం చేసుకుంటే ఎన్ని అంతస్తులైనా నిర్మించుకోవచ్చన్న భావన ఏర్పడిందని విమర్శలు ఉన్నాయి.

**నిద్రలో టౌన్ ప్లానింగ్ విభాగం?**

అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం నిద్రావస్థలో ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో టౌన్ ప్లానింగ్ అధికారి రాధాకృష్ణ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఘటన కూడా ఈ విభాగంలో అవినీతి ఉందనే ఆరోపణలకు బలం చేకూరుస్తోంది. భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన తర్వాత పర్యవేక్షణ జరపడంలో అధికారులు విఫలమవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు వచ్చినప్పుడు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు అంటున్నారు.



అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు



అక్రమంగా బహుళ అంతస్తుల భవనం

**అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం: డిప్యూటీ కమిషనర్ సుదాంశు**

ఈ విషయంపై మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుదాంశు మాట్లాడుతూ,.. గుండ్లపోచం పల్లి డివిజన్ పరిధిలోని మైసమ్మగూడలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. టౌన్ ప్లానింగ్ సిబ్బందితో చర్చించి అక్రమంగా భవనాలు నిర్మించిన వారికి నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతిలో ప్రత్యేక కార్యక్రమాలు

**మొదటిపేజీ తరువాయి...**

అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. గ్రామ, పట్టణాల్లో ప్రజలకు లబ్ది చేకూర్చిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేవిధంగా చేయడమే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. మార్చి 6 నుండి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులను అందరినీ భాగస్వాములు చేసి, జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాల్టీలల్లో కార్యక్రమాలను టీమ్ వర్క్ తో చేపట్టాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పరిశుభ్రత, ఫైళ్ళ క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్-అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత, వ్యవసాయం, విద్య, యువత, క్రీడలు, మహిళలు, పర్యావరణం వంటి ప్రభుత్వ రంగాలకు సంబంధించిన 10 టీమ్‌లు ఉంటాయని, ప్రతి టీమ్ కొరకు నోడల్ అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి కార్యక్రమాన్ని డాక్యుమెంటే్షన్ చేయాలని, పని చేయక ముందు, పని చేశాక జరిగిన కార్యక్రమ ఫొటోలు, వీడియో లు తీసుకొని డాక్యుమెంటేషన్ చేయాల్సిందిగా ఆదేశించారు. రోజువారీ కార్యక్రమాలు నివేదిక రూపంలో అందజేయాల్సి ఉంటుందని సూచించారు. మార్చి 6 నుండి 15 వరకు పరిశుభ్రత, ఫైళ్ళ క్లియరెన్స్ అనే థీమ్ ఉంటుందని, మార్చి 6న అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో కార్యక్రమ ప్రారంభోత్సవం నిర్వహించాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి?పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. తమ తమ కార్యాలయాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా చేపట్టే ప్రతి పని ప్రజలకు స్పష్టంగా కనిపించాలని చెప్పారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని, ఎవరైనా అలసత్వానికి తావు ఇస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఆర్వో సంగీత, జడ్పీ సిఈవో కృష్ణారెడ్డి, డిపివో సురేశ్ మోహన్, సిపివో సౌమ్య, డీఆర్డీఏ పీడి శ్రీలత, వ్యవసాయ శాఖ అధికారి ఉష, పౌరసరఫరాల శాఖ అధికారి వనజాత, పౌరసరఫరాల శాఖ మేనేజర్ హరీష్, మిషన్ భగీరథ అధికారులు, ఆర్అండ్‌బి అధికారులు, సంక్షేమ శాఖ అధికారులు రామరావు, నవీన్ కుమార్‌రెడ్డి, కేషురామ్, కె.రామవేశ్వరి దేవి, పద్మావతి, ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపివోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన
# భోజనం అందించాలి





**మొదటిపేజీ తరువాయి...**

అడిగి తెలుసుకున్నారు. శ్యామ్ మ్యామ్ పిల్లల ఆరోగ్య పరిస్థితి పై దృష్టి సారించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, హాజరు నమోదు పుస్తకాలు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు.కలెక్టర్ పిల్లలతో ముచ్చటించి వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయం అయినందున పిల్లల తో పాటు కలెక్టర్ భోజనం చేశారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సప్లిమెంటరీ పోషకాహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు .అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, పిల్లల ఆరోగ్యం మరియు శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాడ అధికారి వెంకట్ రెడ్డి, శిశు సంక్షేమ అధికారిణి కృష్ణ వేణి, సూపర్వైజర్ జయశ్రీ, నిర్మల, అంగన్వాడి టిచర్ లు , సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యసభకు నామినేషన్ వేసిన నరేందర్ రెడ్డినీ కలిసిన కాంగ్రెస్ పార్టీ నేత శ్రీనివాస్ రెడ్డి

- **నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు చెప్పిన బుయ్యని**



**తాండూరు, మేజర్ న్యూస్(మార్చి 05):** కాంగ్రెస్ పార్టీ నుండి రాజ్యసభకు నామినేషన్ వేసిన వేం.నరేందర్ రెడ్డినీ గురువారం నాడు తాండూరు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్బీఓఎల్ ప్యాక్టరీ అధినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి కలిశారు.కాంగ్రెస్ పార్టీ నుండి రాజ్యసభకు నామినేషన్ వేసిన సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు చెప్పారు.ఈ సందర్భంగా వేం.నరేందర్ రెడ్డి సన్మానం చేశారు.అలాగే హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వాటర్స్ లో ఉన్న ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కూడా కలిశారు.రాజకీయాల గురించి చర్చ వచ్చినట్లు తెలుస్తుంది.

## నూతన ఎస్సై భరత్ భూషణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చక్రంపల్లి సర్పంచ్ బాల్ రాజ్ గౌడ్




**మోమిన్ పెట్, మేజర్ న్యూస్( మార్చి 05):** మోమిన్ పేట్ నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన జి భరత్ భూషణ్ ను చక్రంపల్లి సర్పంచ్ బాలరాజ్ గౌడ్ నాయకులతో కలిసి సన్మానించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి బాల్ రెడ్డి, నారాయణ గౌడ్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు అభినందనీయం

▶▶ హెల్పింగ్ హ్యాండ్స్ ఫర్ పూర్ సంస్థ ఆధ్వర్యంలో కొల్కులపల్లి జడ్‌పిహెచ్‌ఎస్ ఎస్ఎస్‌సి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, సామాగ్రి పంపిణీ

▶▶ ముఖ్య అతిథిగా హాజరై పరీక్షా సామాగ్రిని పంపిణీ చేసిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 05): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి, విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు అభినంధణీయమని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. కొల్కులపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన, సౌకర్యాల పెంపుకు ప్రభుత్వం, దాతలు, స్వచ్ఛంద సంస్థలతో పాటు తమవంతు సంపూర్ణసహకారం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ ఫర్ పూర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మాడ్గుల, కొల్కులపల్లి జడ్‌పిహెచ్‌ఎస్‌లకు చెందిన 60మంది పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కొల్కులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, హెల్పింగ్ హ్యాండ్స్ ఫర్ పూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలిసి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులంతా పరీక్షలంటే భయం, ఆందోళన చెందకుండ తాము చదువుకున్న అంశాలను మననం చేసుకొని పరీక్షలు రాయాలని సూచించారు. రాబోవు రోజుల్లో పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు తగిన బహుమతులు, ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఫర్ పూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు గణేష్‌గౌడ్, రాధకృష్ణ, నక్కెరి రాజు, ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# నానో ఎరువులతో పాటు ప్రకృతి వ్యవసాయ సాగుపై దృష్టి సారించాలి...

▶▶ మండల వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్‌కుమార్...

▶▶ చించోడ్‌లో నానో ఎరువులు, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సధస్సు....



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( మార్చి 05): రైతులు నానో ఎరువులను వినియోగించి తక్కువ ఖర్చులతో లాభసాటి సాగుతో ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని మండల వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చించోడ్ రైతు వేధికలో పరిసర గ్రామాల రైతులకు వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ వారి ఆధ్వర్యంలో నానో ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయ పద్దతులపై అవగాహణ కల్పించారు. ఈ సంధర్భంగా ఏఓ నిశాంత్‌కుమార్, వ్యవసాయ సాగు నిపుణులు రైతులకు నానో ఎరువుల ప్రాముఖ్యతను వివరించారు. నానో యూరియా, నానో డీఏపీ వంటి నానో ఎరువులను సరైన మాతాదులో పంటలకు పిచికారీ చేయడం ద్వారా పంటల ఎదుగుఉదల మెరుగుపడటంతో పాటు ఎరువుల వినోగం తగ్గి ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా పర్యావరణానికి హాని కలగకుండా పంటల ఉత్పత్తి పెరుగుతుందని వివరించారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ పద్దతుల గురించి అవగాహణ కల్పించారు. రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గిస్తూ గోమూత్రం, గోమయం వంటి సహజ వనరులను ఉపయోగించి జీవామృతం, బీజామృతం, వంటి ద్రావనాలను తయారు చేసి పంటలకు వినియోగించడం వల్ల నేల సారం పెరిగి పంటలు ఆరోగ్యంగా పెరుగుతాయని తెలిపారు. సమావేశంలో రైతులు పంటల సాగు ఎరువుల వినియోగం మరియు ప్రకృతి వ్యవసాయ సాగుపై పలు సందేహాలను అడిగి తెలుసుకున్నారు. పంటల దిగుబడులను పెంచుకోవడానికి ఆధునిక వ్యవసాయ సాగు పద్దతులను అనుసరించాలని సూచించారు. నూనే గింజల సాగు కూడ లాభసాటిగా ఉంటుందని తెలిపారు. రైతులకు శాశ్వతమైన వ్యసాయ పద్దతులు, ఆధునిక సాంకేతికతలపై అవగాహణ కార్యక్రమాలను నిరంతరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు హైమావతి, ప్రణీత, చించోడ్ సర్పంచ్ ర్యాకల శ్రీనివాస్, ఉప్పరిగడ్డ సర్పంచ్ చందునాయక్, వెంకట్‌రెడ్డిపల్లి సర్పంచ్ రమేష్‌నాయక్, పుల్చర్లకుంటతండ సర్పంచ్ విస్లావత్ రాజునాయక్, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహం జయించడం చాలా తేలిక

★లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ జి.మహేంద్రకుమార్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 05): మధుమేహం జయించడం చాలా తేలిక అని లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ జి.మహేంద్రకుమార్‌రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు ఆధ్వర్యంలో మాజీ జిల్లా గవర్నర్ గంగాపురం చెన్నకిషన్‌రెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలో 'ఉచిత మధుమేహ నిర్ధారణ' శిభిరం నిర్వహించారు.ఈ సందర్భంగా మహేంద్ర కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... డయాబెటిస్ అనేది 40 ఏళ్లు దాటాక సర్వసాధారణమైనదని, ఎందుకనగా ప్రజల జీవన విధానాలు,ఆహరపు అలవాట్లలో వచ్చిన విపరీత మార్పుల వల్ల చిన్న వసయస్సులో మధుమేహం బారిన పడుతున్నారని అన్నారు. అయితే అందుకు బాధపడవల్సిన అవసరం లేదని జీవనశైలిలో మార్పులు ద్వారా తీసుకునే ఆహరంలో శ్రద్ధ తీసుకుంటే అదుపులో ఉంటుందని చూచించారు. మండల క్లబ్ అధ్యక్షులు విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో శిభిరాన్ని పారంభించారు. 90 పరీక్షలు నిర్వహించుకోగా 12 మందికి డయాబెటిస్ నిర్ధారణ జరిగింది. వారిని మరోసారి నాణ్యమైన ల్యాబ్ ద్వారా పరీక్ష చేయించుకోవాలని సలహా ఇవ్వడం జరిగిందని కోశాధికారి కె.వెంకటేశ్వర్లు గుప్తా తెలిపారు. కార్యక్రమంలో గుండ్ర సుధాకర్‌రెడ్డి, ఉన్ని వెంకటయ్య, యాదగిరి, తిరుపతిరెడ్డి,ఎల్లారెడ్డి, పారిజాతం, బుడ్డీరపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

–మల్లన్న,బీరప్ప, ఈదమ్మ గుడి అభివృద్ధికి రూ.లక్ష విరాళం




చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి05): గ్రామాల్లో ఆలయాలు నిర్మించుకోవడం వల్ల మంచి వాతావరణం నెలకొంటుందని రంగారెడ్డి జిల్లా బీజేపీ యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని నాంచేరి గ్రామంలో మల్లన్న, బీరప్ప గుడి అభివృద్ధికి రూ.50వేలు, శంకర్‌పల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ఈదమ్మ గుడి అభివృద్ధికి రూ.50వేలు విరాళం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆలయాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. గ్రామాల్లో ఆలయాలు నిర్మించుకుంటే ఆధ్యాత్మికత సంతరించుకుంటుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, నాంచేరి సర్పంచ్ ఆశోక్, బీజేపీ నాయకులు ప్రకాష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఎమ్ఈఓ నిరంజన్‌కి శుభాకాంక్షలు



మణికొండ , మేజర్ న్యూస్ (మార్చి 5): మణికొండ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న నిరంజన్‌కి మండల విద్యా అధికారిగా పదొన్నతి లభించడంతో గురువారం అధికారికంగా భాద్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొని నిరంజన్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యా రంగంలో ఆయన చేసిన సేవలను ప్రశంసిస్తూ, ఎం.ఈ.ఓ గా మరింత భాద్యతగా ముందుకు వెళ్తు విధ్యాభివృద్ధికి తొడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. రవికాంత్‌రెడ్డి, చిలుకూరి బీరప్ప, జోన్నాడ సిద్ధప్ప, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్, తొటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. .

# వేం నరేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు



మణికొండ , మేజర్ న్యూస్ (మార్చి 5): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వెం నరేందర్‌రెడ్డి రాజ్యసభకు తెలంగాణ రాష్ట్రం నుండి నామినేట్ చేసిన సందర్భంగా గురువారం చెవేళ్ల మాజీ ఎంపి. గడ్డం రంజిత్‌రెడ్డి, 127,128 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు జితెందర్ మెరుగు కిరణ్‌కుమార్, షేక్ హజీ, శ్రీధర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామ చౌరస్తాలో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

★ ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సీఐకి వినతిపత్రం అందజేత



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 05) : మండలంలోని రంగాపూర్ గ్రామ చౌరస్తా (కాంట) వద్ద వాహనాల రద్దీ కారణంగా తరుచూ జరుగుతున్న ప్రమాదాలను నియంత్రించాలని కోరుతూ గురువారం గ్రామ సర్పంచ్ నేనావత్ బాలకృష్ణ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సీఐ జితేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలకృష్ణ మాట్లాడుతూ..గ్రామ చౌరస్తా వద్ద రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుండడంతో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ముఖ్యంగా గ్రామ చౌరస్తా (కాంట) వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన సీఐ జితేందర్ రెడ్డి సమస్యను పరిశీలించి, బారికేడ్లు ఏర్పాటు చేయడం, 'గో స్లో' హెచ్చరిక బోర్డులు పెట్టడం వంటి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు డబ్బికార్ అజయ్ బాస్, వెలగపల్లి లింగం, గ్రామస్థులు ఒట్టికోట నరసింహ, ఓరుగంటి అంజన్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సదానందం
- సర్పంచ్ లలిత ఆంజనేయులు



**పూడూర్ మేజర్ న్యూస్,(మార్చి 5):** పాడి రైతులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ లలిత ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామంలోని పశువులు వ్యాధుల బారిన పడకుండా పశువైద్యాధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సదానందం మాట్లాడుతూ..పాడి పశువుల పట్ల రైతులు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి అవగాహన కల్పించామన్నారు.పశువులకు చూడి పరీక్షలు నిర్వహించి లేక దూడలకు నట్టల మందులు వేశామన్నారు. పలువురు రైతులకు మందుల పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజాత అలీ, నాయకులు ఆంజనేయులు,ఉప సర్పంచ్ కిష్టయ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ కేశవులు,మైత్రి గోవింద్,ఓఎస్ గోపాల్ వార్డు సభ్యులు దయానంద్, శివకుమార్,తిరుమలయ్య, కృష్ణయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(మార్చి 05):** మండలంలోని పీఎం మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.కలెక్టర్ గా నిహారిక, జిల్లా విద్యాశాఖ అధికారిగా భాను శ్రీ, ఎంఈఓ గా క్రాంతి కుమార్ ప్రధానోపాధ్యాయులుగా సరిత, పీఈటి గా తలారి నవీన్ పదిహేను మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం విద్యార్థులు కథలు, పాటలు, నృత్యాలు, మిమిక్రీ , నాటికలు, కామెడీ సీన్స్ చేశారు. పాల్గొని బాగా చేసిన వారికి ఎమ్ఈవో వెంకట స్వామి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు,ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీహరి రెడ్డి, హన్మంతు, ఉపాధ్యాయులు, సాయిలు గౌడ్, రమేష్ నాయక్,శానమ్మ, రేణుక, మొయినుద్దీన్, రమేష్, వెంకటేష్ , చంద్రశేఖర్, నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం చేసిన నాయకులు



**దౌల్తాబాద్ ,మేజర్ న్యూస్(మార్చి 05):** మండలం లోని హైస్కూల్ లో సిసి రోడ్డు పనులను చెల్లాపూర్ నాయకులు గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కోలుముల శ్యామప్ప,విద్య కమిటీ చైర్మన్ జయమ్మ రాములు,కోస్గి లక్ష్మప్ప,హెచ్ ఎమ్ హన్మంతు,సూర్య రిపోటర్ శ్యామ్ సుందర్,వార్డ్ సభ్యులు అనిత రాఘవేందర్,కోలుమల రాజు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ‘పది’ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- డీఈఓ ఐ. విజయకుమారి
- 903 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 49,999 మంది విద్యార్థులు
- 237 పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 05):** పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ సర్వం సిద్ధం చేసింది. విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఐ. విజయకుమారి తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతులతో పాటు కనీస సౌకర్యాలు కల్పించారు. పదో తరగతి పరీక్షలు ఈ నెల 14 నుంచి ప్రారంభమై ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి. ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. జిల్లాలోని 903 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన మొత్తం 49,999 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో 1,032 మంది ప్రైవేట్ విద్యార్థులు ఉన్నారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 237 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.



అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించనున్నారు.

**ప్రశ్నపత్రాల తరలింపు:**

పరీక్షలు సాఫీగా జరిగేలా జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,834 మంది సిబ్బందిని నియమించారు. వీరిలో 2,769 మంది ఇన్విజిలేటర్లు, 10 మంది ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు, ఒక చీఫ్ సూపరింటెండెంట్, 25 మంది జాయింట్ కస్టోడియన్లు, 21 మంది అదనపు కస్టోడియన్లు, 8 మంది రూట్ అధికారులను నియమించారు. పరీక్షా కేంద్రాలకు 21 పోలీస్ స్టేషన్ల నుంచి ఎనిమిది మార్గాల ద్వారా ప్రశ్నపత్రాలను పోలీస్ బందోబస్తుతో తరలించనున్నారు.

**అరగంట ముందే చేరుకోవాలి:**

విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. కేంద్రాల పరిధిలో బస్సులు సమయానికి నడిచేలా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, 144 సెక్షన్ అమలు చేయనున్నారు.

**జిరాక్స్ కేంద్రాల మూసివేత:**

పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ కేంద్రాలను మూసివేయనున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లకు అనుమతి ఉండదని అధికారులు స్పష్టం చేశారు.

**సౌకర్యాల ఏర్పాటు:**

జిల్లాలోని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, టాయిలెట్లు, అత్యవసర వైద్య సహాయం వంటి సదుపాయాలు కల్పిస్తున్నారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

**పరీక్షలపై భయం పోయేలా మార్గనిర్దేశం చేశాం: డీఈఓ ఐ. విజయ కుమారి**



విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా రాయేలా ప్రత్యేక తరగతులు నిర్వహించామని జిల్లా విద్యాశాఖాధికారి ఐ. విజయ కుమారి తెలిపారు. డిసెంబరు నాటికి సిలబస్ పూర్తి చేసి ప్రాక్టీస్, రివిజన్ పరీక్షలు నిర్వహించామని చెప్పారు. ప్రీఫైనల్ పరీక్షల ద్వారా విద్యార్థుల్లో పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించామని పేర్కొన్నారు.

# మత్తు పదార్థాల మాయలో పడొద్దు... ఆరోగ్యమే అసలైన సంపద

- విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి: ఎస్సై హరి ప్రసాద్, డా. సింధూజ
- మత్తు వ్యసనాల నివారణలో యువతే ముందుండాలి: వీ చారిటీ ఫౌండేషన్ చైర్మన్ బండారి శ్రీనివాస్ రెడ్డి





**కీసర,మేజర్ న్యూస్,(మార్చి 05):** మత్తు పదార్థాలు, డ్రగ్స్, మత్తు పానీయాల వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు కీసర మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వ్యాసరచన పోటీలు గురువారం నిర్వహించారు. వీ చారిటీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, చైర్మన్ బండారి శ్రీనివాస్ రెడ్డి సౌజన్యంతో ఈ పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కీసర పోలీస్ స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్ హరి ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ (పీడీకే) డాక్టర్ సింధూజ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ,.. మత్తు పదార్థాలు, డ్రగ్స్, మత్తు పానీయాలు యువత ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయని తెలిపారు. ఇవి మెదడు, గుండె, కాలేయం వంటి ముఖ్య అవయవాలపై ప్రతికూల ప్రభావం చూపడంతో పాటు మానసిక సమస్యలు, అలవాట్లు పెరగడానికి కారణమవుతాయని చెప్పారు. విద్యార్థులు చదువులపై దృష్టి పెట్టి ఇటువంటి చెడు అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. డ్రగ్స్, మత్తు పానీయాలు వాడటం వల్ల భవిష్యత్తు నాశనం కావడంతో పాటు నేరాలకు కూడా దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వీ చారిటీ ఫౌండేషన్ చైర్మన్ బండారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,... సమాజంలో మత్తు పదార్థాల వినియోగాన్ని తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు చాలా అవసరమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే మత్తు వ్యసనాలపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో సమాజం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు.

మొదటి బహుమతి (రూ.3000) -- బోయ విఘ్నేశ్వరి (10వ తరగతి),
రెండో బహుమతి (రూ.2000) -- సౌభియా (9వ తరగతి),
మూడో బహుమతి (రూ.1000) -- సీమా భుష్రా (8వ తరగతి),
కన్సోలేషన్ బహుమతి (రూ.1000) -- జగ్గుల కిరణ్ కుమార్ (10వ తరగతి)
అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కీసర మండల బీజేపీ సీనియర్ నాయకుడు మెట్టు మహేందర్ యాదవ్, ఉపాధ్యాయులు కె. రవి చంద్రశేఖర్, ఆర్. వెంకటేశ్వర్లు, బి. వెంకటేశ్వర్లు, రామాదేవి, సుభద్రా దేవి, ఆర్. ఆనంద్, డి. సుశీలత, వై. చంద్రారెడ్డి, పి. చందర్, ఏఏపీసీ చైర్మన్ జబీనా ఫాతిమా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డికి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# రంజాన్ మాసంలో సంప్రదాయ దుస్తులకు భలే గిరాకీ

## ఆసక్తి చూపుతున్న యువత





జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 05): రంజాన్ పండుగ సమీపించడంతోపాత బస్తిలో దుస్తుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. యువత ఎక్కువగా సంప్రదాయ దుస్తులైన కుర్తా పైజామా, పఠానీలను ఇష్టపడుతున్నారు. యువత మోడ్రన్ డ్రస్లకు స్వస్తి చెప్పి సంప్రదాయ దుస్తులైన కుర్తా పైజామాలపై మోజు పెంచుకుంటున్నారు. నెత్తిన టోపీ తెల్లటి కుర్తా పైజామా ధరించి ఐదు పూటలా నమాజులు ఆచరిస్తున్నారు. ముఖ్యంగా రంజాన్ పర్వదినాలలో చిన్న పెద్దా తేడా లేకుండా అన్ని వయసుల వారు తెల్లటి కుర్తా, పైజామాలనే ధరిం చడానికి ఎక్కువ ఆసక్తి చూపిస్తుంటారు. దీంతో దుకాణాలలో కుర్తా పైజామాల అమ్మకాలు ఎక్కు వగా సాగుతుంటాయి. యువత ఆసక్తికి అనుగు ణంగా ఇప్పుడు కొత్త కొత్త రకాల కుర్తా పైజామాలు అందుబాటులోకి వచ్చాయి. ఇన్నాళ్లుగా జీన్స్ ప్యాంటు పైన కూడా ధరించేందుకు వీలుగా షార్ట్ కుర్తాలు, పఠాని, అఫ్గానీ కుర్తా పైజామా, షిఫాన్, లెనిన్ తోపాటు షేర్వాణీలు అందుబాటులో ఉండేవి. వాటికితోడు ప్రస్తుతం మరిన్ని కొత్తమోడళ్లు మార్కెట్లో లభిస్తున్నాయి ప్రస్తుతం కోటు ను పోలిఉండే సద్ ఫ్యాషన్ అయింది. ఎన్నో వెరైటీలు...రంజాన్ కోసం స్వదేశీ సంప్రదాయ దుస్తులే కాకుండా పాకిస్తానీ, గల్ఫ్ దేశాల సంప్రదాయ డిజైన్లు సైతం మార్కెట్లో పోటీపడుతున్నారు. బిడ్, థ్రెడ్, హ్యాండ్ వర్క్, ఎంబ్రాయిడరీతో ఆకర్షణీయమైన రంగులతో ముస్తాబైన పఠానీ సూట్ల ధగధగలు, హుందాతనాన్నిచ్చే 'సద్'లు యువతను కట్టిపడే స్తున్నాయి. డార్క్. స్కై బ్లూ, మదురు ఆకుపచ్చ, ఎరుపు, క్రీమ్, తెలుపు రంగు సిల్క్, కాటన్ దుస్తు లతో డిజైన్చేసిన సంప్రదాయపు దుస్తులు ఆకట్టు కుంటున్నాయి. వాస్కోట్లు, బార్డర్లు, గోల్డెన్ థ్రెడ్ వర్క్, యాంటిక్ బిడ్లతో వేసిన సున్నితమైన డిజైన్ల మధ్యలో పొదిగిన కృత్రిమ రత్నాలు, ఎంబ్రాయిడరీ తళుక్కుమనే బూటాలతో యాంటెక్ డిజైన్లను అద్దు కుని యువతరాన్ని కట్టిపడేస్తున్నాయి. చిన్నారుల్ని సైతం ఆకట్టుకునే కొత్త తరహా దుస్తుల్లో ప్రధానంగా పండగ వేళ ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయి.మరికొంత మంది తమకు నచ్చిన డిజైన్లలో దుస్తులు తీసుకొని దర్జీల వద్ద కుట్టించుకుంటున్నారు. యువత అభిరుచికి అనుగుణంగా వందలాది వెరైటీలు అందుబాటులో ఉంచామని మదీనా చౌరస్తా లోని 'మగ్దూమ్ బ్రదర్స్' నిర్వాహకులు తెలిపారు. దుస్తుల విషయంలో రొటీన్కు భిన్నంగా పండు గల సీజన్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కుర్తా పైజమాలు వేయి నుంచి పది వేలు, చిన్న పిల్లలకు ఆరు వందల నుంచి 3000 వరకు, 4000 నుంచి 60 వేల వరకు పెండ్లి లకు షేర్వాని 50 వేల నుంచి నాలుగు లక్షల వరకు, అటార్నీ షూట్లో 1500 నుంచి 4 వేల వరకు, జ్యోతి పూరి 4000 నుంచి 15 వేల వరకు విక్రస్తున్నట్లు షాపుల నిర్వాహకులు అబేద్, మోహినుద్దీన్ హమేద్, లు తెలిపారు.

# కందుకూరు సీఐగా బాధ్యతలు స్వీకరించిన హెచ్. వెంకటేశ్వర్లు





కందుకూరు, మేజర్న్యూస్( మార్చి 05): కందుకూరు పోలీస్టేషన్ సీఐగాహెచ్. వెంక టేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ బాధ్యతలు నిర్వహించిన సీఐ కె.సీతారాం బదిలీపై షాద్నగర్కు వెళ్లారు. ఈసందర్భంగా నూతన సీఐ మాట్లాడుతూ...ప్రజలకు అందు బాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణ,ఫ్రెండ్లీ పోలీసింగ్ బలోపేతం చేస్తామని, చట్టవ్యతిరేక పనులను ఉపేక్షించబోమని తెలిపారు.



శంషాబాద్ ఎయిర్పోర్ట్ లోని జిఎంఆర్ ఎరీనాలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్య, సాక్షిల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవలోని ఆశీర్వదించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు.జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 05):

# మహేశ్వరం సీఐగా రాఘువేందర్ రెడ్డి




మహేశ్వరం, మేజర్ న్యూస్ (మార్చి 05): మహేశ్వరం పోలీస్ స్టేషన్ సిఐగా రాఘ వేందర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ ప్రజలకు అందు బాటులో ఉంటూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

# భీమ్ సేనా యూత్ నూతన కమిటీ ఎన్నిక



కందుకూరు, మేజర్న్యూస్( మార్చి 05): భీమ్ సేనా యూత్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండలంలోని కొత్తూరు భీమ్సేనా యూత్ సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాకర్ల రాజేందర్, ప్రధానకార్యదర్శి లకుమల్ల అశోక్,ఉపాధ్యక్షులు లకుమల్ల పవన్,కాకర్ల ప్రశాంత్, కోశాధికారి వేముల మహేష్, కాకర్ల ప్రభాకర్,కార్యదర్శులుగా ఎం.ఆనంద్, ఎస్.వినోద్ కుమార్,కె.శ్రీకాంత్,ఎస్.నవీన్ సాంస్కృతిక కార్యక్రమాలు ఎం.భూపాల్,ఎస్.మధు, వీ.వంశీ, బి.దీక్షిత్, జె.నవీన్కుమార్,క్రీడలు ఎల్.కుమార్, పి.దినేష్, ఎస్. సాయి కుమార్,పి.ప్రణయ్, కె.శ్రీకాంత్,ఎస్.పంకజ్,ఆర్గనైజర్స్ కె.అరవింద్, పి,మహేష్, కె.అనిల్,ఎం.గీతేష్ కుమార్, ఎస్.వినయ్,ఏ.మణికంఠలను ఎన్నుకు న్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వపు అధ్యక్షులు నూతన కమిటీని అభినందించారు.

# క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

★దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వాలంటీర్ మొగిళ్ల శ్రీకాంత్



కందుకూరు,మేజర్న్యూస్( మార్చి 05): విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఫలితాలు సాధించాలని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వాలంటీర్ మొగిళ్ల శ్రీకాంత్ అన్నారు. దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని రాచులూరు. నేదునూరు,ముచ్చర్ల,గూడూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, పెన్నులు అందించారు.పదవతరగతిలో భాగా చదివి అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో వాలంటీర్స్ ఎలిమినేటి ప్రవీణ్ గౌడ్,డిల్లీ అనిల్,మర్రి ప్రవీణ్ కుమార్రెడ్డి, కుమ్మరి వెంకటేష్, కొలకిచర్ల అభిలాష్, సంగెం రాఘువేందర్, మొగిళ్ల రాహుల్, చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఓడినా మాట నిలబెట్టుకున్న సర్పంచ్ అభ్యర్థి

-రైతుల పొలాలకు మట్టి రోడ్డు వేయించిన శ్రీనివాస్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్న్యూస్(మార్చి05): పంచాయతీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీని ఓడిపోయిన కూడా మాట నిలబెట్టుకున్న ఎన్కేపల్లి సర్పంచ్ అభ్యర్థి సిరిసాని శ్రీనివాస్రెడ్డి. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన శ్రీనివాస్రెడ్డి ఎన్కేపల్లి గ్రామ రైతుల పొలాలకు మట్టి రోడ్డు వేయిస్తానని, నన్ను గెలిపించాలని వేడుకున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. అయినప్పటికి ఇచ్చిన మాట ప్రకారం గురువారం సొంత డబ్బులతో రైతుల పొలాలకు మట్టి రోడ్డు వేయించారు. తనకు పదవులు ముఖ్యం కాదని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే ముఖ్యమన్నారు. గ్రామ ప్రజలకు ఏ అవసరాలు ఉన్న తీర్చేందుకు సిద్దంగా ఉన్నానని తెలిపారు.

# పాఠశాలకు సౌండ్ బాక్స్ బహూకరణ...



ఫరూఖ్నగర్,మేజర్న్యూస్(మార్చి 05): మండల పరిధిలోని రాయికల్ తండ ప్రైమరీ పాఠశాలకు కమ్మ సమైక్య వేధిక ఆధ్వర్యంలో ఇంటెల్ సౌండ్ బాక్స్లను అందజేశారు. మన్నవ నాగరాజు జానకీల కుమారుడు జస్వంత్ భవీన్ పుట్టినరోజు సంధర్భంగా పాఠశాలకు సౌండ్ బాక్స్ను అందించినట్లు కమ్మ సమైక్య వేధిక అధ్యక్షులు మన్నవ సాంబశివరావు తెలిపారు. వేడుకల పేరుతో వృధా ఖర్చులను చేయకుండా ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ బాక్స్ లను అందిచడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమ్మ సమైక్య వేధిక నాయకులు వైకుంఠ సాంబశివరావు, వెంకట్ నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్కే పతంజలి, సర్పంచ్ రాజునాయక్, ఉపాధ్యాయులు సరిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన జిమ్స్ హోమియోపతి వైద్య శిబిరం




ఫరూఖ్నగర్,మేజర్న్యూస్(మార్చి 05):మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో చిన్నజీయర్ స్వామి వారి జిమ్స్ హోమియోపతి వైద్య కళాశాల, ఆస్పత్రి వారు నిర్వహించిన వైద్య శిభిరం విజయవంతమైంది. గ్రామ సర్పంచ్ కృష్ణయ్య వినతితో గ్రామంలో వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్సీ దోలే తెలిపారు. ఈ సంధర్భంగా గ్రామంలో ప్రజలకు వివిధ రకాలవైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు. వైద్య పరీక్షల్లో మెరుగైన వైద్య చికిత్సలు అవసరమైన పలువురికి జిమ్స్ ఆస్పత్రిలో చేర్చుకుని వైద్యం అందిస్తామని తెలిపారు. ఇక నుంచి ప్రతి గురువారం గ్రామంలో వైద్య శిభిరం నిర్వహిస్తామని తెలిపారు. ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసిన ఆస్పత్రి సిబ్బందికి గ్రామస్థుల తరపున సర్పంచ్ కృష్ణయ్య ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పూనమ్ సుతార్, విరాజ్, సుతేఖరావు, దివ్య, క్రిష్ణప్రసన్న, హఫసా, గ్రామ వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అల్మాస్ఖాన్ పేట్ భూముల సంగతేమిటి..?

- సంజీవ స్వామి పేరిట గల 104 ఎకరాల 19 గుంటల భూమి ఎక్కడ..?
- కె. ఎస్. ఆర్. ట్రస్ట్ చైర్మన్ బీజేపీ నాయకులు శరత్ కుమార్ రెడ్డి



**దోమ, మేజర్ న్యూస్ (మార్చి 05):** దేవాదాయ భూముల పరిరక్షణ ధర్మకర్త విధులు కాదా అని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు శరత్ కుమార్ రెడ్డి అన్నారు. దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ....గత కొన్ని రోజుల క్రితం దొంగ ఎంకేపల్లి ( సంజీవనగర్) గ్రామంలోని సంజీవ స్వామి దేవాలయ భూముల రక్షణ కొరకై గ్రామస్థులు రిలే నిరాహార దీక్షలు చేపట్టి ఆలయ ధర్మకర్త పరిగి మాజీ సర్పంచ్ సిద్ధాంతి పార్థ సారథి ఆలయ నిర్మాణానికి కొన్ని ఏళ్లుగా అడ్డు పడుతున్నారని ఆరోపించారు. అందుకు సిద్ధాంతి పార్థసారథి బుధవారం పత్రిక సమావేశం నిర్వహించి తప్పుడు సమాచారం ప్రజలకు తెలిపారని బీజేపీ సీనియర్ నాయకులు శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ భూములు అలాగే ఉన్నాయి అన్నారు. మరిమీరు ఎన్నో ఏళ్ల క్రితం ఇన్ని సంవత్సరాలుగా ధర్మకర్తగా ఉండి ఆలయ నిర్మాణం ఎందుకు చేపట్టలేదన్నారు. సంజీవ స్వామి పేరిట గల 104 ఎకరాల 19 గుంటల భూమి ఉంది అంటున్నారు మరి ఆ భూమి ఎక్కడ ఉంది. ఎన్నో సంవత్సరాలుగా కౌలు డబ్బులతో గుడి నిర్మాణం చేపట్టొచ్చుకదా ఎందుకు చేయలేదు.కౌలు డబ్బులు ఇప్పటి వరకు ఎవరి ఖాతాలో జమ అయ్యాయో తెలుపాలన్నారు. ఎన్నో ఏళ్లుగా చరిత్ర కలిగిన దేవాలయం దూప దీప నైవేద్యాలకు ఎందుకు నోచుకోవడం లేదన్నారు.పరిగి పట్టణంలో గల సంజీవస్వామి భూమి ఒక సంభందం లేని వ్యక్తి పేరిట ఎలా ప్రస్థావిస్తారు.దేవాలయ భూములను అక్రమార్కులు కబ్జా చేస్తే



ధర్మకర్తగా ఉండి మీరు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. ప్రీమీట్‌లో నా తండ్రి పేరు అనంతచారి అని సంభోదించారు కానీ వేరే చోట్ల వెంకటాచారి, సంజీవాచారి అని రికార్డుల్లో ఉంది. ఇంతకు ఈ భూములు మీకు సంభందించినవేనా? అల్మాస్ఖాన్ పేట్ లో ఇంతకు ముందు కొంతమందికి పాస్ బుక్ లు వచ్చి ఉన్నాయి. టెనన్సీ ఉన్న భూములకు ఇంతవరకు విరాసత్ రాలేదు కానీ గత ప్రభుత్వ బంధువుల పైన ఎలా మార్పిడి జరిగినవో యావత్ ప్రజలకు తెలియ పరచి నిజాయితీ నిరూపణ చేసుకోవాలని కె ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిజెపి రాష్ట్ర నాయకులుశరత్ కుమార్ రెడ్డి అన్నారు.జేఏసి చైర్మన్ ముకుంద నాగేశ్వర్ మాట్లాడుతూ దొంగ ఎంకెపల్లి ఆలయ భూముల విచారణ సిట్టింగ్ జడ్జితో చేయించి అక్రమార్కులను గుర్తించి తగిన శిక్ష పడే వరకు భారతీయ జనతా పార్టీ వెనకాడే ప్రసక్తి లేదని ఈ పోరాటం కొనసాగుతుందన్నారు. అదేవిధంగా పరిగి లోని వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని పరిగి శాసనసభ్యులు అభివృద్ధి చేస్తున్నారు కానీ ఎన్నో ఏళ్ళ చరిత్ర కలిగిన సంజీవ స్వామి దేవాలయం పైన ఎందుకు శ్రద్ధ చూపడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బొంగు మల్లేశం, హరికృష్ణ, పరిగి టౌన్ బిజెపి అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, ముకుంద నాగేశ్వర్, మాజీ సర్పంచ్ కేశవులు, ప్రభు నాయక్, బాల్ రాజు, నర్సింలు, కృష్ణ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

- గృహం లేని ప్రతి నిరుపేదకు ఇల్లు లక్ష్యం: ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్
- ప్రజా ప్రభుత్వంలో పేదల సంక్షేమమే ప్రధానం: కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 05):** ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల సాకారం అవుతుందని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ అన్నారు. గురువారం మూడుచింత లపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పొన్నాల్ గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన రాగి స్వాతిబాల్ రెడ్డి దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో గృహం లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల



ఇందిరమ్మ గృహ ప్రవేశంలో పాల్గొన్న నేతలు

పథకం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపల్లి కౌన్సిలర్లు పాపిరెడ్డి, బొమ్మలపల్లి మల్లేష్ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బత్తిని నర్సింగరావు, ఎరుకుల యాదగిరి, నాయకులు బత్తిని పాండు, రాగి మహేందర్ రెడ్డి, తడిసిన నరసింహారెడ్డి, మేడబోయిన వెంకటేష్, కంఠం కృష్ణ తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

- 61,137 మందికి గాను 60,271 మంది హాజరు
- మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు: డీఐఈఓ కిషన్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 05):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో గురువారం నిర్వహించిన ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరం మ్యాథమేటిక్స్, జువాలజీ, హిస్టరీ పేపర్ పరీక్షలు జిల్లాలోని వివిధ పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించారని పేర్కొన్నారు. ఈ పరీక్షలకు జిల్లాలో మొత్తం 61,137 మంది విద్యార్థులు హాజరుకావలసి ఉండగా 60,271 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. 866 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వెల్లడించారు. జిల్లాలో ఎక్కడా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, మొత్తం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డీఐఈఓ కిషన్ వివరించారు.

## బదిలీ అయిన ఎంపిఓ రాజేష్‌ను సన్మానించిన రాఘవేందర్ రెడ్డి

**దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 05):** దోమ ఎంపీఓగా విధులు నిర్వర్తించిన రాజేష్ సూర్యాపేట్ కు బదిలీ అయినా సందర్భంగా ఎంపీపీ తనయుడుపట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి శాలువాలతో సన్మానించారు. దోమ మండలం పంచాయతీ అధికారి (ఎంపీ ఓ గా) బాధ్యతలు నిర్వహించిన రాజేష్ సూర్యాపేట్ కు బదిలీ అయిన సందర్భంగా దోమ మండలానికి వారి చేసిన సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో అత్యున్నతమైన స్థాయికి ఎదగాలని కోరుకుంటూ మాజీ ఎంపీపీ తనయుడు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి శాలువాతో సన్మానించి పూల గుచ్చం అందజేశారు.



## రోడ్డు ప్రమాదంలో ఒక్కరికి తీవ్ర గాయాలు

- సకాలంలో ఆసుపత్రికి తరలించిన 108 సిబ్బంది



**కీసర,మేజర్ న్యూస్,(మార్చి 05):** రోడ్డు ప్రమాదంలో ఒక్కరికి తీవ్రగాయలైన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి...కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపల్లి దాయరలో వెంకటేష్(32) నెల్లూరు జిల్లా నుండి బ్రతుకుదెరువుకై విచ్చేసి నివాసం కుటుంబసభ్యులతో అద్దెకు ఉంటున్నాడు.బ్రతుకు అభినందించారు. నగరంలో పెయింటింగ్ చేస్తూ జీవనం సాగించే వెంకటేష్ రోజులాగే విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో కుందనపల్లి గ్రామ సమీపంలో గుర్తుతెలియని వాహనం డీ కొట్టి వెళ్ళిపోయింది. దాంతో తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావమైంది. ప్రమాదం గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా కీసర 108 సిబ్బంది ఈ.ఏం.టి చిత్రం రవి పైలెట్ శ్రీనివాస్ లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని అపస్మారక స్థితిలో పడి ఉన్న వెంకటేష్ ను అంబులెన్స్ లోకి తీసుకొని అత్యవసర వైద్యం అందిస్తూ సకాలంలో గాంధీకి తరలించారు. కీసర 108 సిబ్బంది ఈ .ఏం.టి చిత్రం రవి నీ గాంధీ ఆసుపత్రి వైద్యులు అభినందించారు, మరియు వెంకటేష్ కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు

## విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

- మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్‌నాయక్




విద్యార్థులతో మాట్లాడుతున్న వైస్ చైర్మన్ శంకర్‌నాయక్

**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 5 ):** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్‌నాయక్ ఆకాంక్షించారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. చదువుపై దృష్టి పెట్టి, బంగారు భవిష్యత్తును రూపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, వసతులు, భోజనం కల్పిస్తుండటంతో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో ఉపాధ్యాయులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## రాజ్యసభ అభ్యర్థిగా వేం నరేందర్ రెడ్డి

- ఎంపికపై అభినందనలు తెలిపిన వజ్రేష్ యాదవ్



వేం నరేందర్ రెడ్డి కి అభినందనలు తెలుపుతున్న వజ్రేష్ యాదవ్ తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( మార్చి 05):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికైన వేం నరేందర్ రెడ్డికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. పార్టీ నాయకత్వం నరేందర్ రెడ్డిపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా వారు రాజ్యసభ వేదికగా ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నర్సిరెడ్డి భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ప్రత్యేక వైద్య సేవలు : జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి



రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి5) : ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో వైద్య అరోగ్య సేవల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా నేటి నుండి ప్రత్యేక వైద్యులచే జిల్లా వ్యాప్తంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. నేటి నుంచి 99 రోజుల పాటు (వచ్చేనెలా 12వ తేదీ వరకు) నిర్వహించబడుతుందని తెలిపారు. జిల్లాలో మొదటి దశ కార్యక్రమములో మాత, శిశు, వృద్దుల కోసం పీహెచ్‌సీల్లో స్పెషలిస్ట్ డాక్టర్లచే పరీక్షలు నిర్వహించి చికిత్స చేయడం జరుగుతుందన్నారు. కౌమార దశలో ఉన్న వారికి అనీమియా పరీక్ష, మెన్సెస్ పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆర్‌బిఎస్‌కె డాక్టర్ల ఆధ్వర్యంలో రెసిడెన్సియల్ పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు, ఆడపిల్లలకు గైనకాలజిస్ట్‌లచే పరీక్షలు చేసి చికిత్స, సూచనలు అందించనున్నట్లు చెప్పారు. వృద్దుల కోసం, వృద్దాప్య ఆశ్రమాలలో కూడా ప్రత్యేక వైద్యులచే పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మోగా హెల్త్ క్యాంపులో మహిళలకు సింధు ఆసుపత్రి సౌజన్యంతో, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి నిర్వహిస్తున్న ఈ శిభిరంలో గైనాకాలజి, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, డెర్మటలోజీ అప్తమాలజి, ఈంఎస్.టి., డెంటల్ స్పెషలిస్టు వైద్యులు పాల్గొని పరిక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా మహిళలకు, మామోగ్రామ్ అల్ట్రా సౌండ్,పాప్ స్మియర్, ఈ.సి.జి., 2-డిఎకోం. ఎక్స్-రే వంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ల్యాబ్ ఇన్వెష్టిగేషన్‌లు సీబీపీ, ఎల్ఎఫ్‌టి, టీఆర్ఎఫ్‌టీ, థైరాయిడ్ ప్రొఫైల్, హచ్‌వి, వీడీఆర్ఎల్, తదితర టెస్టులు తెలంగాణ డయాగ్నోస్టిక్స్ అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు.



# బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకానికి దరఖాస్తులు ఆహ్వానం

## ★ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ముందుకు రావాలి : ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 5)ః

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద 2026?27 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం ద్వారా షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పథకం కింద 2026?27 విద్యా సంవత్సరానికి 1వ తరగతి డే స్కాలర్, 5వ తరగతి రెసిడెన్షియల్ విభాగాల్లో ప్రవేశాల కోసం అర్హత కలిగిన ఎస్సీ విద్యార్థులను చేర్చుకోవడానికి ఆసక్తి గల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. నిర్దేశిత నమూనాలో దరఖాస్తులను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని, దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ మార్చి 25, 2026 అని వెల్లడించారు. ఇతర వివరాల కోసం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ సూచించారు.

# మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను పరామర్శించిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు




రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి5) : కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ తల్లిగారు గుర్క మంగమ్మ ఈనెల 3న నాడు పరమపదించిన సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడు ఎం బి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో తోటి టి.జి.వో అధికారులతో మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి తనయుడు నాగం శశిధర్ రెడ్డి, యాదవ సంఘం నాయకులు స్టేట్ ప్రెసిడెంట్ వెంకటనర్సయ్యా యాదవ్, వైస్ ఛైర్మన్ బి. రాములు యాదవ్, చైర్మన్ శంతన్న యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బాలగౌడ్, ఆర్. రవి, కౌన్సిలర్ అర్జునయ్య, టి.జి.వో హైదరాబాద్ బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ కొత్త విద్యాసాగర్, పి.పిరయ్య యాదవ్, డి. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇదిగో అదిగో అంటూ రైతు భరోసాను ఊరిస్తున్న ప్రభుత్వం

## ★జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొంతం మాధవరెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 05): రైతులకు పంట పెట్టుబడికి ప్రభుత్వం అందించే రైతుబరోసాను అదిగో ఇదిగో అంటూ ఊరిస్తూ పబ్బం గడుపుతుందని సీపీఐ సీనియర్ నాయకులు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొంతం మాధవరెడ్డి విమర్శించారు. గురువారం కందుకూరు మండలంలోని మురళినగర్, చిప్పలపల్లి, ధన్నారం, పులిమామిడి,జైత్వారం, కొత్తగూడ గ్రామాలలో రైతు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలక్షన్‌లు వచ్చినప్పుడే రైతులు గుర్తుకు వస్తారని తర్వాత అన్నదాతలు గుర్తుకు రారని అన్నారు. రైతులకోసం 9 వేల కోట్లు సిద్ధంగా ఉన్నాయని తెల్లవారే వరకు రైతుల ఖాతాలో జమ అవుతాయని తెలిపిన సీఎం నేటికి రైతుల ఖాతాలోకి రైతుభరోసా రాలేదని అన్నారు. ఎలాంటి కొర్రిలు పెట్టకుండా రైతులకు తక్షణమే రైతుభరోసా జమచేయాలని ఆయన



డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు నాయకులు బి.రామ్‌చందర్, కె.రామ్‌రెడ్డి, బి.విజయ్, కే.నరేందర్,ఎస్.కె.ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన కొత్త కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 05): వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి జిల్లా జడ్జి చంద్ర కిషోర్ ను మర్యాద పూర్వ కంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి జిల్లా జడ్జికి పూల మొక్కను అందజేశారు.

# గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్‌లకు అవగాహన కార్యక్రమం

▶▶ ముచ్చింతల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన మాడ్గుల మండల సర్పంచ్‌లు ▶▶ పంచాయతిరాజ్ చట్టం, గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు చేయాల్సిన విధుల పై శిక్షణలో అధికారులు అవగాహన కల్పించారు. : కొల్కులపల్లి, అప్పారెడ్డిపల్లి సర్పంచ్‌లు







మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 05):రంగారెడ్డి జిల్లాలోని ముచ్చింత్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లందరికి పంచాయతిరాజ్ చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని మాడ్గుల మండలం కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి, అప్పారెడ్డిపల్లి సర్పంచ్ కాస సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతిలలో నెలకొన్న సమస్యల పరిష్కారం, ప్రజలకు మౌళిక వసతుల కల్పన, ఆదాయ వనరులను సమకూర్చుకోవడం తదితర అంశాలపై గ్రామ ప్రథమ పౌరులైన సర్పంచ్‌ల బాధ్యత, చేయాల్సిన విధి విధానాలపై అధికారులు అవగాహన కల్పిస్తున్నట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు అనురాధకిషన్‌రెడ్డి, సత్యనారాయణలు గురువారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ స్వర్ణభారత్ ట్రస్ట్, పంచాయతిరాజ్‌శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో 5 రోజుల పాటు కొనసాగే శిక్షణకు మాడ్గుల మండలం నుండి వివిధ గ్రామపంచాయతిల సర్పంచ్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి, సమస్యల పరిష్కారంతో గ్రామపంచాయతిలను ఆదర్శంగా తీర్చిదిద్దుకునేలా ఈ కార్యక్రమంలో అధికారులు సర్పంచ్‌లకు క్షుణ్ణంగా వివరించడం జరుగుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తమతో పాటు మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు కొత్త జ్యోతిపాండుగౌడ్, కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి, బావండ్లపల్లి కోటయ్య, ఆమనగంటి రాధరమేష్‌రెడ్డి, ఇస్లావత్ సరితదేవిలాల్‌నాయక్, జగన్‌గౌడ్,చాన్‌పాష్ తదితరులు హాజరైనట్లు సర్పంచ్‌లు అనురాధకిషన్‌రెడ్డి, సత్యనారాయణలు వివరించారు.

# ఫోక్సో కేసు నిందితుడికి రెండేళ్ల జైలు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 05): బాలిక కిడ్నాప్, అత్యాచారానికి సంబంధించి ఫోక్సో చట్టం కింద నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ, ఎల్బీనగర్ ఫాస్ట్ ట్రాక్ న్యాయమూర్తి గురువారం తీర్పు వెలువరించారు. పహాడీ షరీఫ్ సీఐ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. మహేశ్వరం మండలం ఇమామ్ గూడకు చెందిన తిక్కల నరసింహ ముదిరాజ్ (40), 2025 సంవత్సరంలో మహిళలతో, పిల్లలపట్ల నేరాలకు పాల్పడినట్లు



రుజువు కావడంతో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్షతోపాటు 5వేల జరిమానా, బాధితులకు 1లక్ష నష్ట పరిహారం చెల్లించాలని తీర్పును వెలువరించారు.

# పరిమితికి మించి సీలింగ్ భూమి కలిగి ఉన్న పార్థసారథి భూముల్ని పేదలకు పంచాలి

## బీఎంపీ పార్టీ వికరాబాద్ జిల్లా అధ్యక్షులు ఘట్య నాయక్ డిమాండ్



**దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 05):** దేవాలయ భూములను అన్యాక్రాంతం చేయడమే కాకుండా, అక్రమంగా పరిమితికి మించి సీలింగ్ భూముల్ని కలిగి ఉన్న పార్థసారథి భూముల్ని భూమి లేని పేదలకు పంచాలని బిఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ పాత్లావత్ ఘట్య నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంజీవ స్వామి ఆలయానికి వంశ పారంపర్యంగా ధర్మకర్తలుగా ఉన్నామని చెప్పుకుంటూనే గుడి శిధిలావస్థలో ఉండగా కనీసం ధూప దీప నైవేద్యాలను కూడ పట్టించుకోకుండా ఇన్నిరోజులు తాత్సారం చేసి, ఇప్పుడు తగుదునమ్మా అంటూ నేను ఇది చేశా అధి చేశా అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన సంజీవ స్వామి జాతర మహోత్సవాలు నేడు వెల వెల పోవడానికి కారణం ప్రజలా లేక ధర్మకర్తల అనేది ఆ స్వామికే తెలుసని అన్నారు. ఇప్పటివరకు ఏ రోజు కూడ ధర్మకర్తల సమావేశం నిర్వహించి గుడి బాగుకోసం ఏం నిర్ణయాలు తీసుకున్నారో పార్థసారథి కి తప్ప మిగతా వారికి తెలుసో లేదో అన్నారు. ఇదంతా ఒక ఎత్తయితే వారు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో స్వయంగా వారి నోటివెంట మాకు 1400 ఎకరాల సీలింగ్ భూమి ఉంది అని పచ్చి నిజం మాట్లాడటం ప్రజలందరూ ఇప్పటికే గమనించారని అన్నారు. 1970 -73 సీలింగ్ యాక్ట్ ప్రకారం ఒక కుటుంబానికి 50 ఎకరాకు మించి భూమి ఉండొద్దని ఉన్నది తనకు తెలియదా అని ప్రశ్నించారు. కుటుంబంలో 5 మంది సభ్యులు ఉంటే 10 – 18 ఎకరాల మాగాణి 60 ఎకరాల లోపు మెట్ట ఉండొచ్చు అని యాక్ట్ చెబుతుందని ఈ లెక్కన 1400 ఎకరాల భూమి ఎలా సమకూరిందని ప్రశ్నించారు. ఇలా అయితే సంజీవ స్వామి ఆలయ భూములు కూడ స్వాహా అయ్యాయేమో అనే అనుమానం తన స్టేట్మెంట్ విన్నాక ఎవరికైనా కలుగుతుందని అన్నారు. తక్షణమే ప్రభుత్వ యంత్రంగా ఈ విషయంలో జోక్యం చేసుకొని దర్యాప్తు చేసి ఆలయానికి ధర్మకర్తలుగా గ్రామస్తులనే నియమించాలని దానితోపాటు పార్థసారథి భూమి వివరాలు లెక్కలు తీసి అక్రమంగా ఉన్న, పరిమితికి మించి ఉన్న భూముల్ని ప్రభుత్వం భూమి లేని పేదలకు పంచాలని డిమాండు చేశారు.

# హరితహారం చెట్లు నరికివేసిన కేసగ్రాండ్ వెంచర్ యాజమాన్యం

## చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్



హరితహారం చెట్లు నరికివేతకు ముందు...




వెంచర్ ముందు చెట్లు నరికివేసిన అనంతరం

**మేడ్చల్, మేజర్ న్యూస్, (మార్చి 05):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు ప్రస్తుతం పెద్ద చెట్లుగా పెరిగాయి. అయితే అవి తమ వెంచర్ గేటుకు అడ్డంగా ఉన్నాయనే కారణంతో ప్రైవేటు వెంచర్ యాజమాన్యం చెట్లను నరికి వేయడం స్థానికుల్లో ఆగ్రహాన్ని రేకెత్తించింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పూడూర్?కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని పూడూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న కేసగ్రాండ్ వెంచర్ యాజమాన్యం పూడూర్ చౌరస్తా నుండి పూడూరు గ్రామం వరకు రహదారి ఇరువైపులా ఉన్న హరితహారం వృక్షాలను తమ సిబ్బందితో నరికి వేయించినట్లు గ్రామస్తులు తెలిపారు. తమ వెంచర్‌కు అడ్డుగా ఉన్నాయని చెప్పి రహదారి పక్కన ఉన్న భారీ వృక్షాలను తొలగించడం సమంజసం కాదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లు ప్రయాణికులకు చల్లని నీడనిచ్చి పరిసరాలకు ఆహ్లాదాన్ని పంచిన పచ్చని చెట్లు లేక ఇప్పుడు ఆ రహదారి బోసిపోయినట్లుగా కనిపిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా హరితహారం కింద నాటిన చెట్లను నరికివేయడం బాధాకరమని, సంబంధిత అధికారులు స్పందించి కేసగ్రాండ్ వెంచర్ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని పూడూరు గ్రామస్తులు కోరుతున్నారు.


# తుమ్మల పల్లి లో 15 లక్షల రూపాయలతో ఐ మాక్స్ లైట్ల కు భూమి పూజా

**- సర్పంచ్ సానా సలీమ్ పటేల్ ఆధ్వర్యంలో జరిగింది - ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:5): మండల పరిధిలోని తుమ్మల పల్లి లో గురువారము నాడు ఉదయం గ్రామంలో ఐ మాక్స్ లైట్ల కు సర్పంచ్ సానా సలీమ్ పటేల్ ఆధ్వర్యంలో భూమి పూజా చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని ఆయన తెలిపారు. మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి గ్రామములో చీకటిని పారద్రోలి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు అని ఆయన తెలిపారు. మన ప్రభుత్వ రంగ సంస్థల అధినేత మన ఎమ్మెల్యే శంకరన్న ఆదేశాలతో ఈనాడు ప్రతి గ్రామంలో ఐ మాక్స్ లైట్ల తో పాటు సి సి రోడ్లు, డ్రైనేజీ పనులకు సంబంధించిన అన్ని గ్రామాల లో మంజూరీ చేశాడని ఆయన తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలం లో ఇందిరమ్మ ఇళ్లు కానీ మహిళలకు ఉచిత అర్ టి సి బస్సులలో ఫ్రీ, 200 యూనిట్ల విద్యుత్, గ్యాస్ సిలిండర్ కేవలం 500 రూపాయలకే పంపిణీ చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు తెలిపారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తారని ఆయన తెలిపారు. మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో మహిళా శక్తి భవనాలను మన ఎమ్మెల్యే శంకరన్న మంజురిచేశరని ఆయన తెలిపారు. ఈ రోజు తుమ్మల పల్లి లో 15 లక్షలతో, వనం పల్లి లో9 లక్షలతో, ఇంద్రా నగర్ లో 9 లక్షలతో, చేగి రెడ్డి గణా పూర్ లో 12 లక్షలతో ఐ మాక్స్ లైట్ల కు శంకుస్థాపన చేయడం జరిగింది అని రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలుక గూడెం సర్పంచ్ చాకలి బందయ్య, సర్పంచ్ చందు నాయక్, గొబ్రనాయక్ , మాజీ ఎం పి టి సి పిట్ల రజిత, ఆయా గ్రామాల సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు మాజీ ఎం పి టి సి లు, మండంలోని కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహాది వేడుకల్లో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్



**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 5):** కొడంగల్ పట్టణంలో గురువారం పలు వివాహాది వేడుకలు జరిగాయి. మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, వైస్ చైర్మన్ శంకర్‌నాయక్ వివాహాది వేడుకలకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాం రవిని మర్యాదపూర్వకంగా కలిసిన కేతావత్ సుధాకర్ నాయక్



**శామిర్ పేట, మేజర్ న్యూస్, (మార్చి 05):** మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాం రవిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షుడు కేతావత్ సుధాకర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాం రవికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం పరస్పరం ఆప్యాయంగా మాట్లాడుకుంటూ పలు సామాజిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు.


# విద్యుత్ మీటర్ రీడర్ కార్మికులకు 30 రోజులు పని దినాలు కల్పించాలని మహా ధర్నా





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( మార్చి 05 ) : విద్యుత్ మీటర్ రీడర్ కార్మికులకు 30 రోజులు పని దినాలు కల్పించాలని ఇబ్రహీంపట్నం డివిజన్ తుర్కయంజాల్, ఇంజాపూర్ సెక్షన్ మీటర్ రీడర్ లు పేర్కొన్నారు.గురువారం ఆటోనగర్ లోని సరూర్ నగర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ మీటర్ రీడర్ కార్మికులు మహా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా కాంట్రాక్టర్ల ద్వారా ఫీస్ రేట్ పద్ధతిన స్పాట్ బిల్లింగ్ మీటర్ రీడర్ లుగా పని చేస్తున్నామన్నారు. మీటర్ రీడర్ లకు ఉద్యోగ భద్రత కల్పించి, సమాన వేతనాలు పెంచాలన్నారు.5 రోజులుగా ధర్నా చేస్తున్నా ఇబ్రహీంపట్నం డివిజన్ విద్యుత్ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ఫేక్ ఆర్డర్ కాపీ చూపించి పనిలో చేరాలని ఇబ్రహీంపట్నం డివిజన్ విద్యుత్ అధికారులు తమపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. వెంటనే పనిలో చేరి బిల్లులు వసూలు చేయాలని, లేకపోతే పనిలో నుంచి తొలగిస్తామని డివిజన్ డీఈ, ఏడీ, ఏఈలు తమను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలగమల్ల గణేష్, పవన్, సభ్యులు శివ, రాకేష్, శ్రీకాంత్, ప్రవీణ్, నవీన్, శ్రీధర్, వి. శివ, గణేష్, సురేష్, నర్సింహా, బాల కృష్ణ, దేవులాల్, మోహన్, సతీష్, కశిరం, రాజు, వినోద్, ఎస్ అనిల్, రాజకుమార్, టి. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సురంగల్‌లో విద్యుత్ ఆర్టీసీ బస్ సర్వీస్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరిన 14వ వార్డ్ కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్

**ఎమ్మెల్యే ఫోన్ తో సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ విద్యుత్ అధికారులు...**







మొయినాబాద్, మేజర్ న్యూస్ మార్చి( 4 ) : సురంగల్ గ్రామానికి కరోనా కంటే ముందు గతంలో ఉన్నట్లు ఆర్టీసీ బస్ సర్వీసులు పునరుద్ధరించేలా చూడాలని సురంగల్ క్వాటర్స్ లో విద్యుత్ సమస్య తీర్చేందుకు ఒక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని , సురంగల్ మొయినాబాద్ మున్సిపాలిటీ 14 అవార్డు కౌన్సిలర్ శ్రీధర్ చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య కోరారు అందుకు స్పందించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా తప్పకుండా తీరుస్తానని మున్సిపల్ కు కావలసిన నిధులను కూడా మంచి రోజులు చేయడం జరిగిందన్నారు 26 వార్డులలో ఏ సమస్య ఉన్న విడుదలవారీగా తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు కర్రోల శ్రీధర్ మాట్లాడుతూ నూతనంగా14వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికై మొట్టమొదటిసారి స్థానిక ఎమ్మెల్యే యాదయ్యను కలవడంతో గ్రామానికి ఆర్టీసీ బస్ గ్రామంలోని క్వాటర్స్ దగ్గర విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఇచ్చేందుకు సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు

అనంతరం మెహిదీపట్నం డిపో మేనేజర్ మూర్తిని కలిసి వినతి పత్రం అందజేశారు డిపో మేనేజర్ బిబికె మూర్తి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్షలు ఎస్ ఎస్ సి పరీక్షలకు ప్రత్యేక బస్సులు కేటాయించడం జరిగిందని ఈ పరీక్షలు అయిపోయిన వెంటనే నూతన బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు బిఆర్ఎస్ నాయకుడు గడ్డం అంజిరెడ్డి , మాజీ వార్డ్ మెంబర్లు కర్రల భాస్కర్, ఎలుగని అశోక్ గౌడ్, మేకల శివ, ఎలుగని ఓం ప్రకాష్ గౌడ్, ఎల్గని చిరంజీవి కలిసిన వారిలో ఉన్నారు

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వండి సార్... ఎమ్మెల్యే కాలే యాదయ్య



మొయినాబాద్ మేజర్ న్యూస్ (మార్చి5 ).. చేవెళ్ల నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు కావలసిన నిధులు మంజూరు చేయాలని చేవెళ్ల నియోజకవర్గం శాసనసభ్యులు కాలే యాదయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి చెవుల నియోజకవర్గంలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల కొరకు కావలసిన నిధులను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందజేశారు చేవెళ్ల బీజాపూర్ హైవే నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న రహదారి నిర్మాణ పనులకు కావలసిన నిధులు నియోజకవర్గంలో తాగునీటి సమస్య విద్య వైద్యం విస్తరణ వంటి అంశాలకు కావలసిన వాటిపై ముఖ్యమంత్రితో ఆయన సుదీర్ఘంగా చర్చించారు ముఖ్యంగా నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడ్డ మున్సిపాలిటీలకు కావాల్సిన నిధులు ఇవ్వాలని కోరారు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన నిధులు ఇవ్వాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు వేసవికాలం మొదలైతున్న తరుణంలో నియోజకవర్గంలో ఎక్కడ మంచినీటి సమస్య రాకుండా చూసుకుంటానని తెలిపారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేస్తూ ఈయని హామీలను కూడా నియోజకవర్గ ప్రజలకు అందించినందుకే నియోజకవర్గంలో మూడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేశామని ఆయన అన్నారు నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన సహాయ సహకారాలు ప్రభుత్వం పూర్తిగా అందిస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావంతో కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

**తుర్కయంజాల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి**





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( మార్చి 05 ) : విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావంతో కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోగలరని, విద్యాబోధనలో నూతన పరిజ్ఞానాన్ని ఉపయోగించి నాణ్యమైన విద్యను అభ్యశించడంతో భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని తుర్కయంజాల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి అన్నారు.గురువారం ఏ ఎన్ ఆర్ టీమ్ ఆధ్వర్యంలో రాగన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తొర్రూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎలిమినేటి నరసింహా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చినతనం నుంచే సరైన మార్గదర్శకత్వం వల్ల పిల్లలు గొప్ప విజయాలు సాధిస్తారని పేర్కొన్నారు. అనంతరం పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విలువైన సూచనలు చేశారు. పదో తరగతి అనేది విద్యార్థి జీవితంలో కీలక దశ అని, క్రమశిక్షణతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,ఏ ఎన్ ఆర్ టీమ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..

**- నక్కలపల్లి గ్రామ సర్పంచ్ మంగళరం యాదయ్య, ఉపసర్పంచ్ నిరంజన్ గౌడ్**

**-లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ**




మొయినాబాద్: మేజర్ న్యూస్ (మార్చి5) అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయని నక్కలపల్లి , గ్రామ సర్పంచ్ మంగళరం యాదయ్య, అన్నారు . గురువారం మొయినాబాద్ మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల కార్యక్రమం నిర్వహించారు నక్కలపల్లి గ్రామ సర్పంచ్ యాదయ్య, ఉపసర్పంచ్ నిరంజన్ గౌడ్ లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ హౌసింగ్ స్కీం ద్వారా నిరుపేదలకు సొంతింటి కలను సహకారం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతోందని వారు పేర్కొన్నారు. గ్రామంలో అర్హత కలిగిన మరికొంతమంది లబ్ధిదారులను కూడా ఈ పథకంలో భాగస్వాములు చేయడానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నామని గ్రామ సర్పంచ్ మంగళరం యాదయ్య, తెలిపారు. అర్హులకు పథకాలు అందజేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న గృహ సదుపాయం అభినందనీయమని, త్వరలోనే కార్యరూపం దాల్చనుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోడంపట్ల గోపాల్ రెడ్డి, మంగళరం బుచ్చయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు గౌరీ రవి, నాయకులు భాను గౌడ్, గౌరీ శ్రీకాంత్, ఎండి.ఆశం, లబ్ధిదారులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## అమెజాన్ డేటా సెంటర్‌ను సందర్శించిన డిసిపి యోగేష్ గౌతమ్




షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 05)షాబాద్ మండల పరిధిలోని అమెజాన్ డేటా సెంటర్ ను చేవెళ్ల జోన్ డిసిపి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పరిశీలించారు. అనంతరం షాబాద్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీసు సిబ్బందితో మాట్లాడారు. క్రమశిక్షణతో మెలుగుతూ డ్యూటీలు నిర్వహించాలని, ప్రజలతో మమేకమై, వివాదారహిత ప్రాంతంగా షాబాద్ మండలాన్ని తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాబాద్ సిఐ కాంతారెడ్డి, ఎస్సైలు, ఇతర పోలీస్ సిబ్బంది, అమెజాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేటినుండి ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు : ఎంపీడీవో బి. సరిత

కందుకూరు, మేజర్ న్యూతస్ (మార్చి05 ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే 99 రోజులు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నేటి నుండి ప్రారంభం కానున్నట్లు ఎంపీడీవో బి సరిత గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. మండలంలో నేటి నుండి జూన్ 12 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సానిటేషన్, తడి చెత్త పొడి చెత్త నిర్వహణ, విద్య, వైద్యం ఆరోగ్యం, గ్రామాలలో రోడ్ల మరమ్మతులు, శ్రమదానం, వన సంరక్షణ, పశువుల షెడ్స్ నిర్మాణాల కార్యక్రమాలు మండలంలోని 35 గ్రామపంచాయతీలలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మార్చి 6 నుండి జూన్ 12 వరకు దశలవారీగా శాఖల వారీగా చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రణాళికకు సంబంధించి నేటి నుండి మార్చి 15 వరకు పంచాయతీరాజ్ శాఖ ద్వారా రోజువారి షెడ్యూల్ ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో పేర్కొన్నారు గ్రామాలలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తమ సహకారాన్ని అందిస్తూ విజయవంతం చేసేందుకు సహకరించాలని ఎంపీడీవో కోరారు.

# ఏఆర్‌సీఐ ముందు నిర్వాసితుల న్యాయం కోసం అఖిలపక్ష ధర్నా

**- బాలాపూర్ భూముల కోల్పోయిన నిర్వాసితుల కమిటీ డిమాండ్.. - భూములు తీసుకుని ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేశారు : చిగిరింత నరసింహారెడ్డి**






బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 05):మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధి బాలాపూర్ డివిజన్‌లో ఏ ఆర్‌సీఐ ముందు భూములు కోల్పోయిన నిర్వాసితుల న్యాయం కోసం అఖిలపక్ష నాయకులు సంయుక్తంగా పోరాటం ప్రారంభించారు. భూములు కోల్పోయిన కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బాలాపూర్ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి పాల్గొని నిర్వాసితులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పేరుతో రైతుల భూములను స్వాధీనం చేసుకుని ఆర్‌సీఐ సంస్థను స్థాపించినప్పటికీ, ఆ భూములు ఇచ్చిన కుటుంబాలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం, సంబంధిత అధికారులు పూర్తిగా విస్మరించారని తీవ్రంగా మండిపడ్డారు. భూములు కోల్పోయిన 95 కుటుంబాలకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్కరికీ సరైన న్యాయం జరగలేదని, ఇది నిర్వాసితుల పట్ల జరిగిన ఘోరమైన మోసం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ..

1990సం.. లో బాలాపూర్ గ్రామం సర్వేనెంబర్ 74 సుమారు 95 ఎకరాల భూమిని ప్రభుత్వ అవసరాల కోసం,అభివృద్ధి పేరుతో భూములు తీసుకోవడం మాత్రమే కాకుండా, ఆ భూముల యజమానుల భవిష్యత్తు గురించి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. బాలాపూర్ భూములు కోల్పోయిన నిర్వాసితుల కమిటీ తో పాటు అఖిలపక్ష నాయకులు ఏ ఆర్ సీ ఐ కీ కొన్ని కీలక డిమాండ్ల ఉంచింది. భూములు కోల్పోయిన మిగిలిన కుటుంబాలకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలి, ఏ ఆర్ సి ఐ యజమాన్యం నిర్వాసితుల కుటుంబాలకు ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి, భూములు కోల్పోయిన రైతులకు టెక్నికల్ నాన్ టెక్నికల్ పోస్టుల్లో అవకాశాలు ఇవ్వాలి, నేటి వరకు ఉద్యోగాలు ఇవ్వని నిర్వాసితుల కుటుంబాలకు తక్షణమే న్యాయం చేయాలని కమిటీ స్పష్టం చేసింది.

నిర్వాసిత కుటుంబాలు సంవత్సరాలుగా న్యాయం కోసం తలుపులు తట్టుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, వారి హక్కులను సాధించేందుకు ఇకపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించే వరకు, ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదని, అన్ని పార్టీల నాయకులు ఏకతాటిపైకి వచ్చి న్యాయం సాధించే వరకు విశ్రమించబోమని స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి, వంగెటి లక్ష్మారెడ్డి, పీసీసీ సభ్యుడు వంగేటి ప్రభాకర్ రెడ్డి, నాయకులు బాలింగని జంగయ్య, కోలన్ తిరుపతి రెడ్డి, మేకల సంజీవ, మాజీ సర్పంచ్ జి. రఘునందన్ చారి, తిమ్మిని గిరీష్, బ్యాంక్ డైరెక్ట్ చిగిరింత శ్రీరామ్ రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల రాజేందర్ రెడ్డి, పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర జైహింద్, ఇక్కే కొండల్, శశిధర్ రెడ్డి, నిరుడు శ్రీరాములు, టేకుల శశిధర్ రెడ్డి, క్యారగరి శ్రీధర్, పగడాల ఉమేష్ తదితర అఖిలపక్ష నాయకులు హాజరై నిర్వాసితులకు మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా నిర్వాసితులు కూడా తమ సమస్యలను వివరించి, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఉద్యోగాల హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. బాలాపూర్ ప్రాంతంలో ఈ ధర్నా కార్యక్రమం ప్రజల్లో చర్చనీయాంశంగా మారిందిని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిగతా నాయకులు బొర్ర రవి, గడ్డం వెంకటేష్, బాలాపూర్ కుల సంఘాల నాయకులు, బాలాపూర్ యువత, రైతులు తదితరులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు.

# తుమ్మలపల్లిలో ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు జన్మ దిన వేడుకలు

**- సర్పంచ్ సాన సలీమ్ హర్షద్ పటేల్ ఘనంగా సన్మానం**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:5): గురువారం నాడు ఉదయం తుమ్మల పల్లి లో ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు జన్మదిన వేడుకలను సర్పంచ్ సానా సలీమ్ పటేల్, హర్షద్ పటేల్, అజమ్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట కేకును కట్ చేసి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ను శాలువాల తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి టి సి పిట్ట రజిత, వార్డు సభ్యులు బంగారు అనసూయ, జే. వెంకటయ్య, చిలుక మర్రి రాజకుమార్, పిట్ట సలోమి, ఎం. శ్రీను, పిట్ట ఎలీషా, పిట్ట చంటయ్య, నాయకులు బంగారు అంజయ్య, చాకలి మల్లయ్య, బంగారు బాపయ్య, పిట్ట జంగయ్య, చెన్నయ్య, సతయ్యా, పిట్ట మాణిక్ రావు, పురుషోత్తం, బంగారు శ్రీధర్, సురేశ్, రాములు, బంగారు అమృతమ్మ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి : ఏడిఏ శోభారాణి



అమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్05) ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఏడిఏ శోభారాణి చెప్పారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆమనగల్లు వ్యవసాయ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల రైతులు 2025,26 సంవత్సరానికి గాను హాకా ఆధ్వర్యంలో 90% సబ్సిడీపై ప్రభుత్వం జిప్సం సరఫరా చేయనున్నట్లు ఆమె తెలిపారు. సమస్యాత్మక భూములైన క్షార భూములలో జిప్సం ఎకరాకు ఒక టన్ను చొప్పున వినియోగించుకోవాలని ఆమె సూచించారు. లోతుగా దుక్కి చేసి నీరు ఎక్కువగా నిల్వ ఉండేలా చూసుకోవాలి, లవణాలు అడుగుకు చేరిన అనంతరం కాలువల ద్వారా నీటిని బయటికి వదలడం ద్వారా క్షార భూములు, సారవంతమైన భూములుగా మారుతాయని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా ఎస్ఎంఎఎం పథకంలో భాగంగా ప్రాథమిక సహకార సంఘాలు, రైతు ఉత్పత్తి దారుల సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు 40 శాతం సబ్సిడీపై డ్రోన్ లు అందజేయనున్నట్లు ఆమె వివరించారు. ఈ అవకాశాన్ని రైతు ఉత్పత్తి దారుల సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రాథమిక సహకార సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె కోరారు.

# ప్రశాంతి హిల్స్‌లో విద్యార్థులకు ఆరోగ్య అవగాహన సదస్సు

**ఈటీవీఈనాడు ఆధ్వర్యంలో సిర్ల హిల్స్ కాలనీ పాఠశాలలో కార్యక్రమం**




బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 05):జీహెచ్ఎంసీ 58వ డివిజన్ ప్రశాంతి హిల్స్ పరిధిలోని సిర్ల హిల్స్ కాలనీ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ప్రముఖ మీడియా సంస్థలు ఈటీవీఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంచింది. ఈ కార్యక్రమానికి బాలాపూర్ ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రిషిత్, డాక్టర్ శ్రీనిధి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు చేశారు. పరిశుభ్రత, సమతుల్య ఆహారం, వ్యక్తిగత శుభ్రత వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్, బీజేపీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి ముఖ్యం అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని తెలిపారు. మన పెద్దలు చెప్పినట్లుగా ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యం ఉన్నప్పుడే మన జీవితం సాఫల్యం సాధిస్తుంది అని ఆయన అన్నారు.

విద్యార్థులు రోజూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, చేతులను సరైన సమయంలో శుభ్రంగా కడుక్కోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి అలవాట్లు తప్పనిసరిగా పాటించాలని ఆయన అన్నారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఈటీవీఈనాడు సంస్థలు చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు కాంతారావు, బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు బాలమణి, హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ సునీత, రవీందర్ రెడ్డి, ఏఎన్ఎం బాలమణి, వీణ, ఆశా వర్కర్ కవిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఈనాడుఈటీవీ బృందానికి, సహకరించిన వైద్యులు, హెల్త్ సిబ్బంది, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు పసునూరి బిక్షపతి చారి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ అవగాహన సదస్సు ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్య పరిరక్షణపై మంచి చైతన్యం ఏర్పడిందని నిర్వాహకులు తెలిపారు.

# రాజ్యసభ అభ్యర్థి వేం. నరేందర్ రెడ్డికి బి-ఫారం అందజేత - టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో మర్యాదపూర్వక భేటీ



బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 05): హైదరాబాద్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని ప్రభుత్వ సలహాదారు వేం. నరేందర్ రెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజకీయ వాతావరణం ఉత్సాహంగా మారగా, పార్టీ నాయకులు వేం. నరేందర్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్, వేం. నరేందర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ అధికారిక అభ్యర్థిగా ఎంపికైన వేం నరేందర్ రెడ్డి కి టీపీసీసీ తరఫున అధికారిక 'బి-ఫారం'ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు వేం నరేందర్ రెడ్డి పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా విశేష సేవలు అందించారని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందన్నారు. రాజ్యసభ సభ్యునిగా ఆయన ఎన్నికవడం ద్వారా తెలంగాణ రాష్ట్ర సమస్యలను జాతీయ స్థాయిలో బలంగా ప్రస్తావించే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్, విజయరమణ రావు, అలాగే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వారు వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన రాజ్యసభ ఎన్నికల్లో విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ భేటీ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పార్టీ బలోపేతం, రాష్ట్ర అభివృద్ధి వంటి అంశాలపై కూడా పరస్పరం చర్చించారు. వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థిత్వం పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని నాయకులు పేర్కొన్నారు.